

శ్రీశ్రీశ్రీ ముఖలింగేశ్వర స్వామి వారి దేవస్థానం
శ్రీ ముఖలింగం, శ్రీకాకుళం జిల్లా, కాశీసమతుల్య క్షేత్రం (దక్షిణ కాశీ) (14549)
మహా శివరాత్రి మహోత్సవములు
తేది: 08-03-2024
శుక్రవారం నుండి
తేది: 11-03-2024
సోమవారం వరకు
తేది: 08-03-2024 శుక్రవారం
మహాశివరాత్రి "జాగరము"
తేది: 09-03-2024
శనివారం
పడియా
తేది: 10-03-2024
ఆదివారం
మహా పడియా
తేది: 11-03-2024 సోమవారం
చక్రతీర్థ స్నానం
మః గం.12-00 లకు వంశధార నదిలో
త్రిశూల స్నానం
చైర్మన్
మరియు
పాలక మండలి సభ్యులు
గమనిక: శ్రీ స్వామి వారికి సమర్పించిన విరాళము కార్యనిర్వహణ
అధికారి వారికి ఇచ్చి తగు రశీదు పొందవలెను.
ఇతరుల చేతికి ఇచ్చినవి దేవస్థానమునకు చెందవు.
కుమారి కళ్యాణి గజపతి నారాయణ మహాదేవ్ వర్మ
వ్యవస్థాపక ధర్మకర్త
అర్చకులు, గ్రామ పురోహితులు, గ్రామ పురజనులు
పి.ప్రభాకరరావు కార్యనిర్వహణాధికారి,
దేవదాయ ధర్మదాయ శాఖ
సౌత్ ఇండియా షాపింగ్ మాల్
జి.టి.రోడ్, శ్రీకాకుళం
అతి తక్కువ ధరలకే పెళ్ళిపట్టుచీరలు మా ప్రత్యేకత
వివాహాలు &
పండుగ వేడుకలు
సరికొత్త వెడ్డింగ్ ప్రపంచంలోకి అడుగు పెట్టండి
కాంచీపురంలో సొంత మగ్గాల పై
తయారైన కంచి పట్టు చీరలు కంచి ధరలకే..
SOUTH INDIA
shopping mall
Textiles | Jewellery



## శ్రీ ముఖలింగేశ్వర స్వామి వారి
# మహా శివరాత్రి ఉత్సవములు

శ్రీ వారాహీ సహిత శ్రీ ముఖలింగేశ్వర స్వామి పరబ్రహ్మణేయ నమః

శ్లో॥ వేణుగంగా నదీ స్నానం అష్టలింగ ప్రదక్షిణం
ముఖలింగం ముఖం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే

### అహ్వానము

భక్త మహాజనులారా !

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభకృత్ నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం తేది. **08-3-2024** నుండి తేది. **11-3-2024** సోమవారం వరకు శ్రీ రాజా పర్లాకిమిడి వారి శాశ్వత ధర్మకర్తృత్వ పుణ్య క్షేత్రమైన శ్రీముఖలింగ క్షేత్ర మందు మహాశివరాత్రి ఉత్సవములు అత్యంత వైభవముగా జరుపబడును.

కాశీలో గంగలో స్నానం, శ్రీ శైలంలో శిఖరం, ముఖలింగంలో స్వామివారి ముఖ దర్శనము చేసిన పరమ పుణ్య ప్రధమని క్షేత్రపురాణము చెప్పుచున్నది..

శ్లో॥ కాశీ సమదు క్షేత్రం నానా తీర్థం సమన్వితం
దేవాలయే శోభమానం సువర్ణమణి నిర్మితైః

శ్లో॥ బహులింగసమా కీర్ణం సమస్త ఫలదాయకం
కృత త్రేతా ద్వా పరేషుదేవద్యైః పూజితంసదిం.

ఈ శ్లోకములబట్టి యీ క్షేత్రము యొక్క మహాత్మ్యష్టత, ప్రాచీనతలు మనకు తెలియవచ్చు చున్నవి.

### ఉత్సవ కార్యక్రమములు

## తేది. 08-3-2024 శుక్రవారం
## మహా శివరాత్రి "జాగరము"

సూర్యోదయ పూర్వం 3.00 గంటలకు శ్రీ స్వామివారి సుప్రభాతసేవ అర్చక స్వాములచే లోకకల్యాణార్థం శాశ్వత ధర్మకర్తలు శ్రీ పర్లాకిమిడి మహారాజులు (శ్రీ కళ్యాణి గజపతి నారాయణ మహాదేవ్ వర్మ) వారి పేరున దేవస్థానం తరఫున ప్రత్యేక అభిషేకం జరుపబడును, తదుపరి భక్తులకు దర్శనములు.

రాత్రి 12.00 గంటలకు **లింగోద్భవ** కార్యక్రమం నిజరూప దర్శనం, పాగాపంచాల ధారణ, శిఖర దీపారాధన, శ్రీవారాహీ అమ్మవారికి కుంకుమార్చన జరిపి, శ్రీస్వామివారిని అలంకరణలతో బ్రహ్మాండమైన గజవాహన తిరువీధి సేవ జరుపబడును.

## తేది. 09-3-2024 శనివారం
## పడియా మహోత్సవము

శ్రీ స్వామివారికి అభిషేకములు, దర్శనములు.
శ్రీ వారాహీ అమ్మవారికి విశేషకుంకుమార్చనలు జరుపబడును.

**తేది. 10-3-2024 మహాపడియా మహోత్సవము**

శ్రీ స్వామివారికి అభిషేకములు, పూజలు, అమ్మవారికి కుంకుమార్చనలు జరుపబడును. పవిత్ర వంశధార నదీతీరంలో పితృశ్రార్ధాది తిలతర్పణాలు మొదలగు కార్యక్రమములు జరుపబడును.

## తేది. 11-3-2024 సోమవారం
## శ్రీ స్వామివారి చక్రతీర్థ స్నానం
### (త్రిశూల స్నానం)

మధ్యాహ్నం 12.00 గంటలకు శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులు (పార్వతీ పరమేశ్వరులు) నంది వాహనముపై అత్యంత సుందరముగా అలంకరించి క్షేత్రం ఉత్తర దిశగా మంగళ వాయిద్యములతో ఊరేగించుచూ పవిత్ర వంశధార నదీ తీరము నందు గల తీర్థ ఘట్టము (పక్షితీర్థం) నందు అర్చక స్వాముల వేదమంత్రోశ్చారణల మధ్య లక్షలాది భక్తుల శివనామ స్మరణాల మధ్య ప్రభుత్వ లాంఛనాలతో శ్రీ స్వామివారి చక్ర తీర్థస్నానం (త్రిశూలస్నానం) జరుపబడును.

## తేది. 11-3-2024 సోమవారం
## సా॥ 7 గంటలకు దేవాలయంలో
## శ్రీ స్వామివారి
# లింగాభరణ
## కార్యక్రమం
## నిర్వహించబడును